ఎమ్మెల్యేగా థామస్ కొనసాగే అర్హత లేదు

- మతం మార్చి మోసానికి పాల్పడ్డారు - హై కోర్టులో సతీష్ రెడ్డి రిట్

విశాలాంధ్ర-తిరుపతి: జిడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్‌ను తక్షణం పదవి నుంచి తొలగించాలని, సామాజిక కార్యకర్త మిట్టపల్లి సతీష్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చారిత్రాత్మక కో వారంటో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణకు స్వీకరించి డబ్ల్యూ.పి. నెంబర్ 26148/2025 కేటాయించింది. ఈ కేసులో సురేష్ కుమార్ న్యాయవాదిగా వ్యవహరిస్తారు. 2024 ఎన్నికల్లో డాక్టర్ వీఎం థామస్ అనే వడింగాడు మునస్వామి థామస్ క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నప్పటికీ, తాను హిందూ షెడ్యూల్డ్ కులానికి చెందినవాడినని తప్పుడు హోదా చూపించి పోటీ చేసి గెలిచారని ఆరోపించారు. ఆయన క్రైస్తవ మతం స్వీకరించినట్టు తమిళనాడు గెజిట్‌లో ప్రకటించారని తెలిపారు. దీని ఆధారంగా తాను నామినేషన్ సమయంలో ఎన్నికల సంఘం, కలెక్టర్, రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద అభ్యంతరాలు తెలుపని చెప్పారు. జాతీయ షెడ్యూల్డ్ కాస్ట్ కమిషన్ కు కూడా ఫిర్యాదు చేశానని చెప్పారు. అనేక ఫిర్యాదులు, ఆధారాలు సమర్పించినప్పటికీ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్

-2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 23 సెప్టెంబరు 2025 8 పేజీలు

ఎర్రమట్టి 'హద్దు' దాటుతోంది

- అధికారుల నిర్లక్ష్యంతోనే అక్రమ తరలింపు
- స్థానికులు, సీపీఐ, టిడిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ.
- క్వారీ పనులు ఆపాలని తహసిల్దార్ ఆదేశాలు.
- ఆందోళన ఉధృతం చేస్తాం: సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: చిత్తూరు కోనసీమ గా ప్రసిద్ధి చెందిన పాలసముద్రం మండలంలో అందమైన ప్రకృతికి నిలయంగా అలరారుతోంది. చెట్లు చేమలు, అందమైన కొండలు ఉన్న ఈ ప్రాతం లో గ్రావెల్ మాఫియాకు అడ్డాగా మారిందని చెప్పొచ్చు.తమిళనాడు సరిహద్దు కావడం తో ఎర్రమట్టి హద్దులు దాటించి సొమ్ము చేసుకుంటున్న దుస్థితి. ఇప్పటికే ఈ అక్రమ మట్టి తరలింపు లపై పలుమార్లు మీడియా వేదికగా నెలలు తరబడి ప్రచారాలు జరుగుతున్నా, స్థానికులు గగ్గోలు పెడుతున్నా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ పరిధిలో కొండల నుంచి అక్రమంగా తమిళనాడు కు తరలిస్తున్న మట్టి రవాణా అపాలంటూ స్థానిక ప్రజలు,సీపీఐ నేతలు ర్యాలీ నిర్వహించి, నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. పాల సముద్రం మండలం తమిళనాడు సరిహద్దు ప్రాంతం కావడంతో అక్రమార్జనే ధ్యేయంగా కొందరు సక్రమ మైన అనుమతులు లేకుండా కొండలు తవ్వి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. స్థానికుల వినతులు పట్టించు కోకుండా అధికారులు మైనింగ్ మాఫియా కు సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే పలుమార్లు పాలసముద్రం లో జరుగుతున్న అక్రమ మట్టి తరలింపు పై సీపీఐ ఆధ్వర్యంలో అధికారులకు విన్నవించడం జరిగిందన్నారు. పిర్యాదులు వచ్చినప్పుడు రెండురోజులు ఆపడం మళ్లీ అక్రమ వ్యాపారానికి అధికారులు సహకరించడం మామూలైపోతోందన్నారు. ఇలానే కొన సాగితే ఈ నెల 25 వతేదీ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

అధికారంలో వున్నా అడ్డుకోలేకపోవడం దురదృష్టకరం: టిడిపి మండల అధ్యక్షులు రాజేంద్ర

టిడిపి పార్టీలో తాము అధికారంలో ఉండి కూడా పాలసముద్రం మండలంలో అక్రమంగా కొండలు తవ్వి మట్టి తమిళనాడు కు తరలిస్తుంటే అడ్డుకోలేకపోవడం, చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం అని టిడిపి మండల అధ్యక్షులు రాజేంద్ర అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి పచ్చని పర్యావరణం

-2లో

హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో

గొడుగుల ఊరేగింపు

జెండా ఊపి ప్రారంభించిన ఉడిపి పలిమారు మటం పీఠాధిపతి విద్యాదీశ తీర్థ స్వామీజీ, హిందూ ధర్మర్థా సమితి ట్రస్టు ట్రస్టీ ఆర్.ఆర్. గోపాల్ జీ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన వాహనం అయిన గరుడ సేవ సందర్భంగా తమిళనాడు భక్తుల తరఫున రెండు మంగళకరమైన వస్తువులు కానుకగా సమర్పించబడతాయి. వాటిలో ఒకటి అద్భుతమైన వెండి పట్టుతో తయారు చేసిన గొడుగులు. గత 20 సంవత్సరాలుగా హిందూ ధర్మార్థ సమితి ట్రస్టు తరఫున టీటీడీకి 11 గొడుగులను సమర్పించబడుతున్నాయి. అందులో భాగంగానే తమిళనాడు హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం గొడుగుల ఊరేగింపు ప్రారంభమైంది. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో అద్వితీయ ఘట్టమైన గరుడ సేవకు ప్రతి సంవత్సరం తమిళనాడు హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో తమిళనాడు నుంచి తిరు వీధులలో గొడుగులను ఊరేగింపుగా తీసుకొని వచ్చి తిరుమల శ్రీవారికి సమర్పించడం విధితమే అందులో భాగంగా సోమవారం ఉదయం తమిళనాడు ప్యారీస్‌లోని దేవరాజ మొదలియార్ వీధిలో ఉన్న చెన్నై కేశవ పెరుమాల్ ఆలయం ఆవరణలో వేకువ జామున నుంచి ఈ పవిత్ర గొడుగులకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉడిపి పలిమారు మటం పీఠాధిపతి శ్రీ విద్యాదీశ తీర్థ స్వామీజీ, హిందూ ధర్మర్థా సమితి ట్రస్టు ట్రస్టీ ఆర్.ఆర్. గోపాల్ జీ, నిర్వాహక ట్రస్టీ వేదాంతం జీ,

-2లో

రోడ్డు ప్రమాదంలో

తల్లి కొడుకులు దుర్మరణం

విశాలాంధ్ర-పుత్తూరు: స్థానిక తాస జ్యూస్ ఫ్యాక్టరీ సమీపంలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకులు దుర్మరణపాలయ్యారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలు.. నింద్ర మండలం అయ్యార్ కండ్రిగ గ్రామానికి చెందిన తల్లీ కొడుకులైన బి.మునెమ్మ (50) బి.బాలాజీ (25) మోటర్ సైకిళ్లపై పుత్తూరు వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పుత్తూరు అన్నగౌరీ హాస్పెటల్ డాక్టర్ ఎం. మూరజ్జ కారును అతివేగంగా నడపడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కారులో ప్రయానిస్తున్న మూరజ్జ సైతం స్వల్పంగా గాయపడడంతో అన్నగౌరీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు బాలాజీ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్గా పనిచేస్తున్నాడు. మృతదేహాలను పుత్తూరు ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు నారాయణవనం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రైతులకు అధికారులకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా వ్యవహరిస్తున్న గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వారి సమస్యలు పట్టించుకునే ఓపిక చేరిక ప్రభుత్వానికి లేకుండా పోవడం చాలా దుర్మార్గమైన విషయం అని ఆయన విమర్శించారు. వీఆర్ఏల సమస్యలు చాలా న్యాయ పూరితమైనవని పేస్కేలు దియేతో కూడిన జీతం తెలంగాణలో ఇస్తున్న విధంగా ఇవ్వాలని అలాగే జిల్లా కలెక్టర్ గారి ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ తో కూడిన తదుపాయాలు కల్పించాలని అలాగే నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా రెగ్యులర్ చేయాలని రెవెన్యూ కార్యాలయాలలో జిల్లాలు ఖాళీగా ఉన్న అటెండర్ వాచ్మెన్ కంప్యూటర్ అసిస్టెంట్ ఆపరేటర్స్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అందులో 70% వీఆర్ఏలకు ప్రాధాన్యత కల్పించాలని గత ఏడాది నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏలకు రాత్రులు షిఫ్టులు వేస్తున్నారని దీనిని వెంటనే రద్దు చేయాలని గత ఏడు సంవత్సరాల కాలంగా వీఆర్ఏల జీతాలు పెరగలేదని 10,500 రూపాయలతో ఎలా కుటుంబాలు గడవాలని ఈ ఏడు సంవత్సరాల కాలంలో విపరీతంగా పెరిగిన ధరలు ఇంటి అద్దెలు స్కూలు ఫీజులు నిత్యవసర వస్తువులు ఎలా జీవనం సాగించాలి అని ఆయన అన్నారు. సిపిఐ కాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ఏఐటీయూసీ తిరుపతి నగల ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి లు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలు చాలా న్యాయబద్ధమైనవని కూటమి నేతలపై వీఆర్ఏలు చాలా ఆశలు పెట్టుకున్నారని ఆ ఆశలన్నీ అడియాశలు చేస్తూ గడచిన 15 నెలల కాలంగా వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరి కాదని. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వి ఆర్ ఏ లందరికి వర్తించాలని వెంటనే వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిద్ధం కావలసి వస్తుంది అని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు సిహెచ్ శివకుమార్ రామకృష్ణ శ్రీనివాసులు వెంకటేష్ వీఆర్ఏల యూనియన్ నాయకులు వెంకటేష్ గీత గజపతి ప్రేమ్ కుమార్ రామ్మూర్తి హరి రామ్మూర్తి లోక వెంకట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పర్యటనతో ఎస్టీకాలనీలో వెలుగులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనసేన పర్యటనతో ఎస్టీకాలనీలో వెలుగులు వచ్చాయి. తొట్టంబేడు మండలం పొయ్యపంచాయతీ ఎస్టీకాలనీలో ఆదివారం స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు జనసే నాయకులు పర్యటించిన విషయం తెలిసిందే. పలు కుటుంబాల వారు తమకు ఇళ్లు లేవని, కనీసం విద్యుత్‌సౌకర్యం కూడా లేని చాలా సంవత్సరాలుగా చీకట్లోనే మగ్గుతున్నామని వారి దృష్టికి తీసుకురాగా సోమవారం మూడు కుటుంబాలకు విద్యుత్‌సౌర్యం ఏర్పాటు చేశారు. దీంతో వారు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్, ఎమ్మెల్యేబొజ్జల సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మణి, గంధం శ్రీను, పసల సురేష్, భానుప్రకాష్, మహేష్, వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

- గ్రంథాలయాల డైరెక్టర్ మునస్వామి

విశాలాంధ్ర-రామకుప్పం: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ డైరెక్టర్ మునస్వామి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుని అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని త్వరలోనే గ్రంథాలయాలకు అవసరమైన పుస్తకాలను కొనుగోలు చేసి పాఠకులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేసేందుకు సచివాలయాలలో రీడింగ్ రూములు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నా అదే విధంగా ఇందుకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు తెలిపారు.

ఇన్సూరెన్సులో '0'శాతం జీఎస్టీపై హర్షం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఇన్సూరెన్సులకు కేంద్ర ప్రభుత్వం జీరో శాతం జీఎస్టీ విధించడంపై ఎల్ఐసీ ఏజెంట్లు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వారుమాట్లాడుతూ ఇది పాలసీదారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ప్రెసిడెంట్ సుబ్బారావు, కార్యదర్శి సతీష్‌బాబు, నారాయణస్వామి, బాబురావు, ఈశ్వర్, మణి, అమృత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరి అమ్మవారి భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం శ్రీ శక్తి చాముండేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద నవ రాత్రి ఉత్సవాల్లో మొదటి రోజున అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉభయదాతలతో కలిసి సోమవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మ వారి ఆలయం వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు.

సామాన్యుడు ఓటు వేసుకోలేనిస్థితిలో ప్రజాస్వామ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సామాన్యుడు తన ఓటును కూడా వేసుకోలేని స్థితిలో మన ప్రజాస్వామ్యం ఉందన్నారు. లోక్‌సభప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా సూళ్లూరుపేటనియోజకవర్గంలో డీసీసీ అధ్యక్షుడు బాలగురవం బాబు, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటా చలపతి ఆధ్వర్యంలో సోమవారం అట్టహాసంగా ఓట్ చోర్ గద్దీ చోడ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాలుగురవం బాబు మాట్లాడుతూ ప్రజాస్వామిక భారతదేశంలో నైతిక హక్కు అయినటువంటి ఓటును కూడా నేడు సామాన్య ప్రజలు వేసుకోలేని దుస్థితి ఏర్పడిం దన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నడుచుకుంటుందని ఈ ఓట్ చోర్ గద్దీచోడ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువై ప్రజల్ని చైతన్య పరచి రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేవరకు ప్రతి ఒక్కరం సైనికుల పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరంరెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, తిరుపతి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కలిందర్, నాయకులు బాలరాజు, బాబు, దేవదానం, వేల్ రెడ్డి, శబరి రాజన్, శ్రీను గౌడ్, భాస్కర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మన డబ్బులు - మన లెక్కలు' పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని ఐదు గ్రామ సమాఖ్యలను 'మన డబ్బులు - మన లెక్కలు' పైలెట్-1 ప్రాజెక్ట్ కోసం ఎంపిక చేశారు. సోమవారం తనపల్లి గ్రామ సమైక్యంలో ఈ ప్రాజెక్ట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.ఎన్. శోభన్ బాబు మాట్లాడుతూ, గత 25 ఏళ్లుగా సంఘాలు ఏర్పడినా లెక్కల భద్రత లోపం వల్ల ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ఎండిఎంఎల్ సూపర్ యాప్‌ను తీసుకొచ్చిందని చెప్పారు. ఈ యాప్ ద్వారా సభ్యుల వ్యక్తిగత సమాచారం, పొదుపులు, అప్పులు, సంఘం లావాదేవీలు, ఉత్పత్తులు, సేవలు అన్నీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మార్కెట్ డిమాండ్ పెంపు, లెక్కల పారదర్శకత, పొరపాట్లపై సభ్యులు ప్రశ్నించే హక్కు లభిస్తుందని వివరించారు. అంతేకాక, ప్రతి 10 సంఘాలకు ఒక ఈ-నారి ఉంటారని, వారి సహకారంతో సభ్యులు ఎప్పటికప్పుడు లెక్కలు చూసుకోవచ్చని సూచించారు. యాప్ వాడకంతో అవకతవకలు అరికట్టి ఆర్థిక లావాదేవీల్లో భద్రత కలుగుతుందని చెప్పారు.ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని మహిళలు ఆర్థిక, సామాజికంగా ఎదగాలని శోభన్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపియం ఐబి వెంకటేష్, ఏపియం నాగేశ్వరరావు, సీసీలు, సంఘమిత్రలు, సిఆర్‌పిలు, మహిళలు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 219లో

కల్వర్టులనూ వదలని కబ్జారాయుళ్ళు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి సమీపంలోని ఎన్ హెచ్ 219 జాతీయ రహదారి పై నిర్మించినటువంటి కల్వర్టును భూ బకాసురులు కబ్జా చేస్తున్నారు. చెన్నై-బెంగళూరు జాతీయ రహదారికి తరలించాల్సిన రాళ్లను ఆ డ్యామ్ వద్ద వేసి పూడ్చడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయమై గ్రామస్తులు ఎమ్మార్వో, మండల పోలీసు వారికి ఫిర్యాదు చేయడం జరిగినది. స్థలాలు పొలాలు చెరువులు స్మశానాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి అవుతున్న విషయం అందరికీ తెలిసిందే ఇప్పుడు కొత్తగా నేషనల్ హైవేల పైన నిర్మిస్తున్న కల్వర్టులను కూడా భూభకాసురులు కబ్జా చేస్తున్నారు. ఈ విషయాలు సంబంధిత రోడ్లు భవనాల శాఖ వారికి తెలియడం లేదా లేక తెలిసిన చర్యలు తీసుకోవట్లేదా అనే విషయం తెలియాల్సి ఉంది. రోడ్ల కింద ఉన్నటువంటి నీరు వెళ్లడానికి నిర్మించిన డ్యాములను పూడ్చివేసి ఆ ప్రదేశాలను కబ్జా చేసి ఇళ్లను రోడ్లను నిర్మించుకుంటున్నారు. ఇలా చేసుకుంటూ పోతే భవిష్యత్తులో మనిషి మనుగడ కూడా కష్టంగా మారుతుందని దేవదొడ్డి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కల్వర్టు పైన కనీసం 20 లింకులు ఉండాల్సిన కాలువను కాస్త కబ్జా చేసుకుని పంట పొలాలుగా ఏర్పాటు చేసుకోవడం వలన చివరిగా మిగిలినటువంటి కల్వర్టు కూడా పూడ్చే క్రియలో మనుషులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే చివరికి రోడ్లు కూడా కబ్జా చేసే పరిస్థితి ఏర్పడుతుందని కొందరు బాహాటంగానే తెలియజేస్తున్నారు. నయానో భయానో ధన బలంతోనో రాజకీయ బలంతోనో ప్రజలనోర్లు మూయించి ఇటువంటి కార్యక్రమాలకు ఊతమిస్తున్నటువంటి వ్యక్తులను శిక్షించాల్సిందిగా దేవ దొడ్డి గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ విషయమై మండల తహసిల్దార్ ఎమ్మెస్ ప్రసన్నకుమార్ ను వివరణ కోరగా సంబంధిత వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి ఇదివరకే రాతపూర్వకంగా తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలి

ఎంపీడీవో వాసుదేవరావు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలో ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలని ఎంపీడీవో వాసుదేవరావు తెలిపారు. సోమవారం స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అమలవుతున్న మామిడి చెట్ల పెంపకం, పశుగ్రాస పెంపకం, ట్రెంచ్ లు, కాలువ పూడికతీత, కుంటల నిర్మాణం, ఆవెన్యూ ప్లాంటేషన్, ఫారం ఫాండ్లు, క్యాటెల్ ఫ్యాండ్లు తదితర పనులపై ఉపాధి కూలీలకు అవగాహన కల్పించి వివిధ రకాల పనులను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క జాబ్ కార్డు గల కూలీ కుటుంబానికి ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి చేకూరిలా క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఉపాధి హామీ ద్వారా జరిగే పనిని ప్రతిరోజు రెండుసార్లు ఫోటో తీసి అప్లోడ్ చేయాలని, పని కల్పించడం కోసం వారం రోజుల ముందే డిమాండ్ తీసుకోవాలన్నారు. అలాగే పనిచేసే కూలీల హాజరు వివరాలను పూర్తిస్థాయిలో కార్యాలయంలో అందించి సకాలంలో వారికి డబ్బులు అందేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే ఫీల్డ్ అసిస్టెంట్ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ ఆషారాణి, ఉపాధి కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జగదీష్‌ను పరామర్శించిన మోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లికి చెందిన జగదీష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తుడా మాజీ ఛైర్మన్, వైఎస్ఆర్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పరామర్శించారు. అలిపిరి నుంచి చెర్లోపల్లికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా ప్రమాదవసాత్తు వాహనం అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలతో స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు కుదరదని చెప్పడంతో కరకంబాడి వద్దనున్న అమరాహాస్పిటల్‌కు చేర్చారు. ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి జగదీష్‌ను పరామర్శించి వైద్యులతో మాట్లాడి అతని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. జగదీష్‌ను పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వర రెడ్డి కూడా వున్నారు.

పర్యావరణ పరిరక్షణ తోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యం

ఎ.ఎం.సి చైర్మన్ జి.ఎం రాజు

విశాలాంధ్ర-కుప్పం: చంద్రన్న మార్కెట్ యార్డ్‌లో స్వచ్చతా హి సేవా కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని ఎ.ఎం.సి చేర్మెన్ జి.ఎం రాజు తెలిపారు. ప్రభుత్వ అదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్చతా హి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మన చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెంచాలని దానితో పర్యావరణ పరిరక్షణ, మన మెరుగైన ఆరోగ్యం సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎ.ఎం. సి డైరెక్టర్లు, కూటమి ప్రభుత్వ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ 1సెక్టార్ బలిజ స్ట్రీట్ అంగన్వాడీ కేంద్రంలో ఎనిమిదవ పోషణ మాసం అయినా స్వస్థ నారి పరివార్ కార్యక్రమంలోభాగంగా ఇసిసిఇ డే ప్రీ స్కూల్ తల్లిదండ్రులుకు అవగాహన ఇవ్వడం. గర్భవతులు, బాలింతలు మరియు చిన్నపిల్లల ఆహారపు పద్ధతులు, అలవాట్లు పై అవగాహన ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా మూడు నుండి ఆరు సంవత్సరాలు పిల్లలు ఆటపాటపాటలతో కూడిన విద్యా, క్యాలెండర్ ప్రకారం విద్య,మెనూ చాట్ ప్రకారం పౌష్టికాహారం ఇవ్వడంపై ప్రజలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన ఇవ్వడం జరిగింది. ఈ ఐసిడిఎస్ సూపర్వైజర్ డి శ్రీదేవి మేడం, మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఈశ్వరి, అంబికా, సుగుణ, మరియు కవిత అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు పూజలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ స్వామివారి అనుబంధం దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఈరోజు మొదటి రోజు సరస్వతి దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు, అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు పూజలు నిర్వహించి తరువాత రాత్రికి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో పెంచల కిషోర్ ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ఏపి ఎన్జీఓ అడ్‌హాక్ కమిటీ

విశాలాంధ్ర-చంద్రగిరి: ఏపిఎన్జిఓ అసోసియేషన్ ఎన్నికలు సమీపిస్తుండటంతో అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్, సబ్ రెజిస్ట్రార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులను కలసి సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించడంతో, సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ పట్ల అధికారుల నుండి సానుకూల స్పందన లభించడంతో అడ్ హాక్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్ హాక్ కమిటీ చైర్మన్ ఎస్.సురేష్ బాబు, కన్వీనర్ రఘు, ఏపిఎస్సీజికై చంద్రగిరి తాలూకా అధ్యక్షుడు ఈశ్వరయ్య, కార్యదర్శి స్వర్ణలత, సభ్యులు పాల్గొన్నారు.

విశ్వంలో ఘనంగా యుఎస్ఓ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్

ముఖ్యఅతిథులుగా డీఈఓ కె.వి.ఎన్. కుమార్

విశాలంధ్ర-తిరుపతి: యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'యుఎస్ఓ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్ - 2025' ను తిరుపతి విశ్వం హై స్కూల్, విశ్వం నగర్, జీవకోన వేదికగా విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, సహకారాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో తిరుపతి మరియు పరిసర ప్రాంతాల పాఠశాలలు ఈ వేదికపై ఒకతాటిపైకి వచ్చాయి. తిరుపతిలో తొలిసారిగా నిర్వహించిన ఈ ఫెస్ట్‌లో జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల విద్యార్థులు స్పాట్ పెయింటింగ్, ప్రసంగం, గ్రూప్ డాన్స్, వన్-యాక్ట్ ప్లే, సైన్స్ ఫెయిర్ వంటి విభాగాలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా విద్యా శాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అయిన ప్రసంగిస్తూ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడేలా సమగ్ర విద్యను అభ్యసించాలని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథులుగా అప్పుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు, విశ్వం ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ డా. ఎన్.విశ్వనాథ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన మాట్లాడుతూ ఇలాంటి జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ గుణాలను పెంపొందించడమే కాకుండా, వారిని భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. యుఎస్ఓ సెక్రటరీ జనరల్ నైనా జైన్ సాన్నిధ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యుఎస్ఓ వైస్ ప్రెసిడెంట్ కె.వి. త్యాగరాజన్, విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, యుఎస్ఓ ట్రెజరర్ విజయ్ కుమార్ మెహ్రా, తిరుపతి జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త డాక్టర్ వి.చంద్రశేఖర్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా యుఎస్ఓ సెక్రటరీ జనరల్ నైనా జైన్ మాట్లాడుతూ గత 75 ఏళ్లుగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు యుఎస్ఓ అంకితభావంతో పనిచేస్తూ, విద్యా మరియు పాఠ్య కార్యక్రమాల్లో అవకాశాలను కల్పిస్తూ, సమగ్ర అభివృద్ధి, నాయకత్వం, సృజనాత్మకతకు ప్రోత్సాహం అందిస్తోంది అని తెలిపారు. విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ ఈ తరహా జాతీయ స్థాయి ఉత్సవాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన యుఎస్ఓ బృందానికి మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పుస్మా నాయకులు రవీంద్ర రెడ్డి,రామ కృష్ణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, వివిధ పాఠశాలల అధినేతలు, ఉపాధ్యాయులు, తలిదండ్రులు పాల్గొని యూఎస్ఓ మరియు విశ్వం విద్యా సంస్థలకు అభినందనలు తెలిపారు.

ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి:కలెక్టర్

పౌరులకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి-ఈ -పంట ఈ- కేవైసీ నమోదు నూరు శాతం పూర్తి చేయాలి

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి అధికారులు,మునిసిపల్ కమీషనర్లు,తాహసిల్దార్లు,మండల ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షిం చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలలో పోలీసు, సర్వే, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖలో వినతులు ఎక్కువ ఉన్నాయని, వీటితో పాటు అన్ని శాఖలలో బియాండ్ ఎస్ ఎల్ ఓ అర్జీల సంఖ్య తగ్గాలని, వీటికి వెంటనే అర్థవంతమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారం అనంతరం వినతులను ఆడిట్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు తమ కింది స్థాయి అధికారులకు వినతులను పంపిన తరువాత అవి పరిష్కరింపబడ్డాయా లేదా అని తెలుసుకోవలసిన బాధ్యత ఉంటుందన్నారు. అవసరమైన అర్జీలకు ఎండార్స్మెంట్ వేయాలని, సమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరగాలన్నారు.జి ఆర్ ఎ స్వయంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలి. ప్రభుత్వం ఏర్పాటు నుండి జిల్లాలో 63063 వినతల స్వీకరించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖలు హెచ్వోడీలు కచ్చితంగా ఉత్తర ప్రత్యుత్తల కొరకు కార్యాలయాలలో ఈ ఆఫీస్ ద్వారా ఫైల్ నిర్వహించాలని ఆదేశించారు. రైతు సమస్యలను ముందుగా గుర్తించి పరిష్కరించాలని అందుకు మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల ఈ పంట నమోదు ప్రక్రియ వంద శాతం నిర్వహించాలని ఆదేశించారు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, సెరికల్చర్ అధికారులు, ప్రతిరోజు నిర్వహించే టూర్ డైరీ సంబంధిత జిల్లా అధికారులకు అందజేయాలని ఆదేశించారు, జిల్లాలో మామిడి పంట పండిన రైతులకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 157 కోట్ల రూపాయలు జిల్లాకు అందజేయుచున్నదని తెలిపారు, ఈ కార్యక్రమంలో జెసి విద్యాధరి డిఆర్ఓ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి : డాక్టర్ మురళి

శంకర్ రాయలపేటలో డెంగ్యూ మలేరియా జ్వరాల రక్తపరీక్షలు

విశాలాంధ్ర- పెద్దపంజాణి: స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో సందర్భం గా కరాయలపేట పంచాయతీలో రక్త పరీక్షలు , షుగర్‌కి పరీక్షలు , బి పి ,డెంగ్యూ అండ్ మలేరియా పరీక్షలు చేయడం జరిగింది, క్యాన్సర్ పైన అవగాహన మరియు స్క్రీనింగ్ తెలియజేశారు అందరికీ ఆరోగ్య సలహాలు , మంచి పోషక ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు తెలియజేశారు సీజనల్ వ్యాధులు ,చర్మ వ్యాధులు గురించి వివరించడం మరియు మాత్రలు , సిరప్స్ , ఇతర మందులు ఇవ్వడం జరిగినది. ఈ ప్రోగ్రామ్ కు డా .మురళీ మెడికల్ ఆఫీసర్ పెద్దపంజాని, సూపర్వైజర్, ఏ ఎన్ ఎం, ఎం ఎల్ హెచ్ పీ, ఆశాస్ పాల్గొన్నారు.

త్రిపుర సుందరీ దేవి అలంకారంలో నైనేరమ్మ

విశాలాంధ్ర- కార్వేటి నగరం: మండల పరిధిలోనే డిఎం పురం దేరా కండిగ నందు దసరా సందర్భంగా దేవి నవరాత్రి పూజలు నిర్వహించారు. ఇందులో మొదటి రోజు త్రిపుర సుందరీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు విశేష పూజలు చేసి సాయంత్రం ఊంజల సేవ నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉభయదారులైన ఆముదాల భీమయ్య దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అన్న జయశంకర్, ఆర్ మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్త బుర్ర ఆనంద్, కార్యనిర్వకుడు డి ప్రకాష్, కే భాస్కర్, కే గోపాల్, కే వాసు, జై శ్రీనివాసులు, జై వెంకటయ్య, పూజారి ఏలుమలై భక్తులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట విద్యుత్ ఉద్యోగులు ధర్నా

విశాలాంధ్ర- చిత్తూరు: తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యుత్ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కేంద్రములోని అమూల్ డెయిరీ వద్ద నుంచి ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా జేఏసీ నాయకులు మురళీకృష్ణ, వివేకానందరెడ్డి, యజ్ఞేశ్వరరావులు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్పత్రిలో వైద్యఖర్చులకు రూ.లక్షలు ఖర్చువుతోందన్నారు. కానీ మెడికల్ బిల్లులు 60 శాతం కూడ కవర్ కావడం లేదన్నారు. మొత్తం వైద్యఖర్చులు చెల్లించాలని. పెండింగ్‌లో ఉండే నాలుగుడీఏ బకాయిలను విడుదల చేయాలన్నారు, 1999%-%2004 మధ్య ఉద్యోగంలో చేరినవారికి ఈపీఎఫ్ పింఛన్ విధానం అమలు చేయాలన్నారు. జేఎల్ఎం గ్రేడ్%-%2 ఉద్యోగులను విద్యుత్‌శాఖలో విలీనం చేసి, జీతాలు పెంచాలన్నారు. డిప్లొమా చేసిన ఓఅండ్ఎం ఉద్యోగులకు పదోన్నతిలో అవకాశం కల్పించాలన్నారు. లైన్‌మెన్లకు లైన్‌ఇన్‌స్పెక్టర్‌గా, సబ్‌ఇంజినీర్‌కు ఏఈగా, ఏఈలకు డీఈ, ఈఈలుగా అవకాశం ఇవ్వాలన్నారు. 25 సంవత్సరాలు పైగా సంస్థలో కష్టపడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. సమానపనికి సమానవేతనం అందజేసి సంస్థలో విలీనం చేయాలన్నారు. సంస్థలోని ఖాళీలను భర్తీ చేసి ఉద్యోగుల పై పని ఒత్తిడి తగ్గించాలన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 25 విజయవాడలో రాష్ట్ర జేఏసీ సమావేశంలో చర్చించి తదుపరి నిర్ణయం ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్రి, బాబు, బాలాజీ, జాఫర్, రమణ, హేమచంద్ర, వరదరాజులు, గోవిందు, అక్బర్, నాగయ్య, రామకృష్ణ అధిక సంఖ్యలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు

గోపిశెట్టి పల్లిలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర -కార్వేటినగరం : స్వస్థ్ నారి స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సోమవారం గోపిశెట్టిపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో డాక్టర్ హేమ శ్రీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలు, కిషోర్ బాలికలకు స్క్రీనింగ్, రక్త పోటు మధుమేహం,క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం. శిశు సంరక్షణ , శిబిరానికి విచ్చేసినటువంటి ప్రజలకు, స్త్రీలకు క్యాన్సర్ స్క్రీనింగ్ లో బ్రెస్ట్, సర్వికల్, క్యాన్సర్ పరీక్షలు చేయడమైనది. అలాగే ఆయుర్వేదిక్ డాక్టర్ ఎస్ దీపిక కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ సభ్యులు అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తెలియజేసి ఫుడ్ స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి లీడర్స్ బాబు రెడ్డి, రాజా, శివ కుమార్, జనార్ధన్, ఆల్లయ్య, పాల్గొన్నారు. అలాగే సురేంద్రబాబు షామియానా అరేంజ్మెంట్స్ భోజన సౌకర్యము కల్పించడం అయినది.

డాక్టర్‌ను సన్మానించిన రాజా

విశాలాంధ్ర-కార్వేటినగరం : మండల వైద్యాధికారులను ఈదువారి పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య భవనంలో ప్రారంభించిన స్వస్థ్ నారి శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ప్రియాంకలను టిడిపి యువ నాయకుడు ప్రొద్దుటూరు రాజా నాయకులు శివకుమార్ సురేంద్రబాబు జనార్దన్ అన్నయ్య చంద్రశేఖర్లు సాలువల కప్పి సన్మానించారు. వైద్యాధికారులు కూడా వేరిని సాలువల కప్పి సన్మానించారు. రాజా మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.

విద్యార్థులకు వృత్తి విద్యపై నైపుణ్యం అవసరం

విశాలాంధ్ర -కార్వేటినగరం: విద్యార్థులకు తమ పాఠశాలలో విద్యలో భాగంగా పుస్తక పరిజ్ఞానం కే పరిమితం కాకుండా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో తనకు నచ్చిన రంగంలో కృషిచేసి స్వయం వృద్ధిని సాధించవచ్చునని సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా కత్తిరిపల్లె ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే 30 మంది విద్యార్థిని విద్యార్థులకు వృత్తి విద్యా కార్యక్రమంలో భాగంగా 10 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం పాఠశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామీణ బ్యాంక్ కత్తెర పల్లె క్రెడిట్ ఆఫీసర్ జాషువా పాల్గొని విద్యార్థులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఐటీ., ఐ టి ఎస్, బి ఎస్ ఎఫ్ ఐ ట్రేడ్లలో ఒక్కో ట్రేడ్లలో 15 మంది చొప్పున 30 మందికి వృత్తిపరమైన అనుభవ పూర్వక శిక్షణ అందించను జరుగుతుందన్నారు. విద్యార్థులు స్థానిక గ్రామ సచివాలయం, గ్రామీణ బ్యాంకులలో 10 రోజుల పాటు శిక్షణలో పాల్గొంటారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సమగ్ర శిక్ష ద్వారా ధ్రువ పత్రాలు పంపిణీ చేస్తారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సర్దార్, వెంకటేశులు, ఫయాజ్, రూప, బాలసుబ్రమణ్యం వృత్తివిద్య శిక్షకులు హరికృష్ణ, ప్రవీణ్, జూనియర్ సహాయకులు హరి ప్రకాష్, విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు కోదండరామాపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి కి ఈరోజు ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా ముందుగా గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం ఆంజనేయ స్వామి వారికి జెండా పూజలు నిర్వహించడం జరిగినది దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు విశేషమైన అలంకారంలో భక్తులందరికీ పోలేరమ్మ అమ్మవారు దర్శనం ఇస్తుంది అని పోలేరమ్మ ఆలయ కమిట సభ్యులు తెలియజేయడం జరిగినది.ఆలయ అర్చకులు శ్రీనివాసులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది.

దళిత కుటుంబానికి న్యాయం చేయండి

విశాలాంధ్ర-గంగవరం,: మండలం కల్లుపల్లి రెవెన్యూ బూడిద పల్లి గ్రామంలో పూర్వం దళితులు త్రాగునీటి బావి ఉన్నది.ఆ బావి పక్కన ఉన్న కాళీ స్థలంలో అదే గ్రామంలో హరిజన వెంకటస్వామి ఇల్లు నిర్మించుకొని గ్రామంలో తోటి పని చేస్తూ కాపురం సాగించారు. ఇంటి నిర్మాణం కోసం కార్పొరేషన్ వారు లోను మంజూరు చేశారు. ఆ ఇల్లు నాణ్యత లేక 2022 పడిపోయింది అప్పటికే వెంకటస్వామి చనిపోయాడు 2022 వరకు వెంకటస్వామి కుమారుడు నరసింహులు కూడా ఊర్లో తోటి పని చేస్తున్నాడు పిల్లలు పెద్దవారు అయ్యి చదువుకున్నారు మనకు తోటి పని వద్దు కూలి చేసుకుందాము అని నిర్ణయించుకొని మేము తోటి పని చేయము వేరే ఎవరితోనైనా చేయించుకోండి అని గ్రామ పెద్దలకు తెలియజేయడం కరిగింది అప్పటి నుండి నరసింహులు కుటుంబానికి కష్టాలు,ప్రారంభ మయ్యాయి పడిపోయిన స్థలంలో తిరిగి రేకులఇల్లు కట్టుకున్నాడు నరసింహులు ఊరిలో తోటి తనం చేయలేదని నెపంతో ఆ గ్రామ పెత్తందారులు పిర్యాదు మేరకు మండల తాహశీల్దారు, గంగవరం పోలీసు తమ సిబ్బందితో ఈరోజు పెత్తందారుల అండతో వచ్చి షెడ్డు కూల్చివేసారు ఉన్న గూడు ఆధారం పోతే మాకు చావే దిక్కు మాకు వేరే ఆదరువు చూపకుండా మీరు మా గ్రామంలో రెడ్లు,చెప్పినట్లు మొండిగా మాపై దాడి చేస్తున్నారు అని మనస్థాపం నరసింహులు భార్య మణెమ్మ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోంది. మానవత్వాన్ని చూపకుండా అగ్రామ పెత్తందారులు,ఓ ప్రజాప్రతినిధి మన్ననలకోసం దళితుని ఇల్లు కూల్చారని బాధితులు ఆరోపించారు.పాపం మునెమ్మ చావు భటుకులమధ్య కొట్టుమిట్టాడుతూ చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్డు పై పడివుంది దీనికి బాధ్యులు,ప్రభుత్వమా?పేదలకు న్యాయం చేయాల్సిన అధికారులా?ఆ గ్రామ పెత్తందారులా? ఇది వివక్ష కాదా? అదే గ్రామంలో ప్రభుత్వ ,చెరువు, వంక, వాగు,పోరంబోకులు,చివరకు దళితుల శ్మశాన వాటికను కూడా గ్రామ పెత్తందారులు ఎవరెవరు ఆక్రమించు కొన్నారు,పూర్తి వివరాలతో రెవిన్యూ అధికారులకు అర్జీలు సమర్పించిన నెలలు గడుస్తున్నా ఏ మాత్రం పట్టించుకోలేదని వాపోయారు. 1.5సెంట్ల స్థలంలో ఉన్న ఇల్లు కూల్చడానికి , పోలీస్ అధికారులు,రెవిన్యూ యంత్రాంగం,అధికారపార్టీ నాయకులు,ఓ అగ్రవర్ణ ప్రముఖ ప్రజా ప్రతి ఇలాంటి వాటికైనా న్యాయం జరిగేలా చట్ట పరమైనచర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (%ఖవూా%) జిల్లా కార్యదర్శి అన్నారు ఈశ్వర్ డిమాండ్ చేశారు. మణెమ్మ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

చౌడేపల్లి మండలం జిల్లాలో మొదటి స్థానం గా ఉండాలి

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం అభివృద్ధి పనులు జిల్లాలో మొదటి స్థానం ఉండాలనే ప్రజా శ్రేయస్సు కోసమే ఉండాలని మండల పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ప్రజల సౌకర్యమే అంతిమ లక్ష్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ నందు ఆక్రమణ కారణంగా గత 40 సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యను సంబంధిత అధికారులతో కలిసి పరిష్కరించారు. ఆక్రమణల నేపథ్యంలో క్రితం తెలుగుదేశం జెండా తొలగిస్తున్న వైసిపి వారిని అడ్డుకున గువ్వల రమేష్ రెడ్డి అరెస్టు చేసి జైలుకు పంపిన సంగతి విధితమే. ఇప్పుడు కాలువల ఆక్రమణలపైన వైయస్సార్ విగ్రహం ఉన్న వాటిని తొలగించకుండా ప్రత్యామ్నయం చూపి కాలువను ఏర్పాటు చేస్తున్న రమేష్ రెడ్డి సేవలను ప్రజలు హర్షించారు.. రాజకాలవ ఆక్రమణ కారణంగా ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల భారీ వర్షాలు పడి ప్రజలకు కాలనీవాసులకు జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇబ్బందులు పడడంతో ఆయన స్వయంగా ఆక్రమణ విషయం పరిశీలించి వాటిని తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రజా సౌకర్యం కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఆక్రమణలు పరిశీలించి సంబంధిత వారితో మాట్లాడి ప్రజా సౌకర్యం కోసం సహకరించాలని కోరారు. దీనిపై ఆక్రమణ దారులు కూడా సానుకూలంగా స్పందించారు.ఆక్రమణ విషయంపై ప్రజా సౌకర్యం కల్పిస్తున్న నాయకుల పనితీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు

దొంగతనానికి గురైన గుజిరి సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్నటువంటి భానుమతి గుజురి షాపులో దొంగలించబడిన గుజిరిసొత్తు మండల పోలీసు వారు రికవరీ చేసి బాధితులకు అందచేయడం జరిగినది.ముద్దాయి తన్వీర్ భాష ను అరెస్టు చేసి ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగినది ఇతని వద్ద నుండి రెండు లక్షల విలువ చేసే సొత్తును స్వాధీనపరిచినట్లు సీఐ పరశురాముడు తెలియజేయడం జరిగినది.

బాలా త్రిపురసుందరి అవతారంలో అమ్మవారు

విశాలాంధ్ర - వి. కోట: దసరా శరన్నవ రాత్రులలో భాగంగా మండలకేంద్రంలో ఉన్న దుర్గా మాత ఆలయంలో మొదటి రోజు అమ్మవారిని బాలా త్రిపురసుందరి అవతారం లో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించడంతో పాటు భక్తుల కోసం ఆలయ ధర్మకర్త ఎస్. ఆర్. దామోదర్ రెడ్డి కమిటీ సభ్యులతో కలసి అనేక సౌకర్యాలు కల్పించారు. మొదటి అభిషేకాన్ని పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు కుటుంబ తో కలసి చేశారు.

ఫిర్యాదు స్వీకరించలేదని మహిళ ఆవేదన

కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు పోలీస్ స్టేషన్లో తన భర్త పై ఫిర్యాదు చేసిన పోలీసులు స్వీకరించలేదని, తిరుచానూరు కు చెందిన వై. హిందూమతి తిరుపతి కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ లో సంయుక్త కలెక్టర్‌కి అర్జీ సమర్పించారు. ఆమె తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఆమె మోతిరాజ్ అనే వ్యక్తిని ప్రేమించి 2022 ఫిబ్రవరి 11న పెద్దల అనుమతితో వివాహం జరిగిందని, మొదట ప్రశాంతంగా సాగిన దాంపత్య జీవితం కొంతకాలానికి భర్త మద్యంకు, అక్రమ సంబంధానికి బానిసై మత్తులో దాడులు చేయడం, అదనపు కట్నం వేధించడం, తన బంగారు ఆభరణాలు తీసుకోవడం వంటి వేధింపులతో దుర్భరమైన జీవితం అనుభవించానని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే రూ.14 లక్షలు, నలుగు సవరాల బంగారం అప్పగించినా వేధింపులు ఆగలేదని తెలిపారు. భర్త మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ప్రశ్నించగా, తనపై దాడి చేసి "నీ చావు నా చేతుల్లోనే జరుగుతుంది" అని బెదిరించాడని ఆమె పేర్కొన్నది. గత ఆగస్టు 22వ తేదీ అర్ధరాత్రి విద్యుత్ నగర్‌లో తమ భర్త, తన అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళ, మహిళా తమ్ముడితో మద్యం సేవిస్తున్న సమయంలో పట్టుకున్నానని, అప్పుడు కూడా దాడి చేశారని పేర్కొన్నారు. దీంతో భర్త కుటుంబ సభ్యులు, బంధువులు ఆమెను ఇంటి నుంచి బహిష్కరించారని, ప్రాణహాని ముప్పు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. "తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో పలు మార్లు ఫిర్యాదు చేయడానికి వెళ్లినా, మహిళను కాబట్టి పట్టించుకోవడం లేదు, కంప్లయింట్‌నే తీసుకోలేదని ఆరోపించారు. భర్తతో తమపై దాడి చేసిన వారిని, తన భర్తతో అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తనకు రక్షణ కల్పించాలని ప్రజా వేదికలో వేడుకున్నారు. ప్రస్తుతం తల్లివద్ద ఆశ్రయం పొందుతున్నానని, తన డబ్బులు, ఆభరణాలు తిరిగి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె విజ్ఞప్తి చేశారు.

కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఇప్పటికే ప్రధాన ఆలయం కొత్త కొత్త రంగులతో విద్యుత్తు దీపాల వెలుగుల మధ్యన దేదీప్యమానంగా వీరాజిల్లుతూ భక్తులను ఆకట్టుకుంటోంది.. ఆలయంతో పాటు గ్రామంలో వాహనం తిరిగే వీధులన్నీ విద్యుత్తు దీపాలతో అలంకరించారు.ఈ నిర్దేశించిన హారతి పాయింట్ల వద్ద చలువ పందిర్లు వేయించారు. గ్రామం మొత్తం విద్యుత్తు దీపాలతో ఎంతో అందంగా అలంకరించారు. ఈనెల 24వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్విఘ్నంగా సాగే బ్రహ్మోత్సవాలకు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లును పూర్తి చేశారు. తిరుపతి నగరంతో పాటు చంద్రగిరి, నగరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. స్వామి వారి వాహన సేవలను భక్తులు కళ్లారా వీక్షించేందుకు వీలుగా హారతి పాయింట్ల వద్ద ప్రత్యేకంగా బ్యారికేడ్లు పెట్టి తొక్కిసలాటకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు. అలంకార మండపం నుంచి వాహనం బయటకు రాగానే భక్తులు అధికంగా అక్కడకు చేరుకునే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరణ చేయడానికి చర్యలు తీసుకున్నారు.

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పర్యవేక్షణ

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఆయన పనులు పూర్తి చేయించారు. ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాలకు ఏ మాత్రం తగ్గకుండా పటిష్ట భద్రత నడుమ బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలను తీసుకుంటున్నారు.

నేడు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి 8గంటల వరకు అంకురార్పణ కార్యక్రమం జరుగుతుంది. అలాగే శ్రీవారి సేనాధిపతి విశ్వక్సేనుల వారి ఊరేగింపును అత్యంత వేడుకగా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా శ్రీవారి వారి సర్వసేనాని ముందుగా పర్యవేక్షణ చేయడంలో భాగమే విశ్వక్సేనుల వారి ఊరేగింపు. అనంతరం యాగశాలలో జరిగే వైదిక క్రతువులతో ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు.

శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానంలో చండీయాగం

విశాలాంధ్ర‌- సూళ్లూరుపేట:శ్రీ చెంగాళమ్మ పరమే శ్వరి దేవస్థానంనందు శరన్నవరాత్రులు సందర్భముగా మొదటి రోజు సహయ కమీషనరు కార్యనిర్వహ ణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ పర్యవేక్షణలో అమ్మవారికి వేద పండితులచే అత్యంత వైభవముగా చండీయాగం నిర్వహించారు.ఉభయకర్తలుగా పి.నాగేశ్వరరావు రాధ దంపతులు విశాఖపట్నం వారు వ్యవహరించారు. దేవస్థానం నందు జరుగు నిత్య అన్నదానానికి బట్టెపాటి శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు వారు రూ.50,000/-లు నగదును సహయ కమీషనరు కార్యనిర్వహణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ అందజేశారు.

భాష్యం స్కూల్ అనుమతులు రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పుంగనూరు: చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మిని సోమవారం రోజున ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు మున్నా ఓ బి సి విద్యార్థి సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్ కలిసి పుంగనూరు పట్టణంలో ఉన్న భాష్యం స్కూల్ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భాష్యం స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు ఆరవ తరగతి చదువుతున్న సాత్విక చిన్నారిపై ఉపాధ్యా యుడు కొట్టడంతో చిన్నారి తలకు భారీ గాయమై వైద్యశాలలో చికిత్స తీసుకున్న విషయం మీకు తెలిసిందే కాబట్టి భాష్యం స్కూలు యాజమాన్యంపై చర్యలు చేపట్టి సాత్విక్ చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు లోకేష్ గిరిధర్ శశి బాలాజీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహ స్తీశ్వరాలయంలోని మృత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ళ, పసుపు, కుంకుమ, విభూతి వంటి వాటితోఅభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ నిర్వహించిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు

విశాలాంధ్ర-పుంగనూరు: టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సోమవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కు అనేకమంది ప్రజలు వారి వారి సమస్యలను అర్జీల రూపంలో ఆయనకు సమర్పించారు. ఆయన అప్పటికప్పుడే పలు సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించి పలు సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజలు నుండి వచ్చే వినతులను జాగ్రత్తగా అధికారులు పెట్టుకుని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర – చంద్రగిరి: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో చంద్రగిరి ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు కె వై రాజా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రైతులకు అధికారులకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా వ్యవహ రిస్తున్న గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వారి సమస్యలు పట్టించుకునే ఓపిక తీరిక ప్రభుత్వానికి లేకుండా పోవడం చాలా దుర్మార్గమైన విషయం అని ఆయన విమర్శించారు. వీఆర్ఏల సమస్యలు చాలా న్యాయ పూరితమైనవని జీతం తెలంగాణలో ఇస్తున్న విధంగా ఇవ్వాలని అలాగే జిల్లా కలెక్టర్ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎస్ తో కూడిన తగు సదుపాయాలు కల్పించాలని అలాగే నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా రెగ్యులర్ చేయాలని రెవెన్యూ కార్యాలయాలలో జిల్లాలో ఖాళీగా ఉన్న అటెండర్ వాచ్మెన్ కంప్యూటర్ అసిస్టెంట్ ఆపరేటర్స్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అందులో 70% వీఆర్ఏలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. గత ఏడాది నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏలకు రాత్రులు షిఫ్టులు వేస్తున్నారని దీనిని వెంటనే రద్దు చేయాలని గత ఏడు సంవత్సరాల కాలంగా వీఆర్ఏల జీతాలు పెరగలేదని 10,500/- రూపాయలతో ఎలా కుటుంబాలు గడవాలని ఈ ఏడు సంవత్సరాల కాలంలో విపరీతంగా పెరిగిన ధరలు ఇంటి అద్దెలు స్కూలు ఫీజులు నిత్యావసర వస్తువులు ఎలా జీవనం సాగించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఇన్చార్జి కోటి, శేషాద్రి, రామ్మూర్తి, వరప్రసాద్, పార్వతి, శ్రీదేవి, మధు, బాలసుబ్రమణ్యం, అనిల్ పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారిని కలిసిన టిడిపి నేత

విశాలాంధ్ర-పుంగనూరు: టిడిపి పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు మైనార్టీ యువ నేత సయ్యద్ సుహేల్ భాష టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు విజయవాడలోని ఉన్నత విద్యా మండలి శాఖ ఐఎఎస్ అధికారి భరత్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి పుంగనూరు పట్టణంలో ఉన్న బాయ్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీలో అధ్యాపకులను సమకూర్చాలని అలాగే పట్టణ పరిధిలో ఉర్దూ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

పతాకావిష్కరణతో దసరా ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని బజారువీధిలో వెలసిన కన్యకా పరమేశ్వరి ఆలయంలో సోమవారం పతావిష్క రణతో దేవీ నవరాత్రుల ఉత్సవాలుప్రారంభమయ్యాయి. ఆల యంలో అమ్మవారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ జూలుగంటి మురళి, లోకేశ్వరరావు, అమృతవల్లి, పాలకమండలి సభ్యులు, మహిళామండలి సభ్యులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీచే శ్రమదాన కార్యక్రమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన పక్షోత్సవాల సంద ర్భంగా శ్రీకాళహస్తిలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం జరిగింది. బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, మాజీ ఉపాధ్యక్షురాలు ఉమా, టీడీపీ నాయకులు రవి, ఉమేష్, బీజేపీ నాయకులు రమేష్ బాబు, సుబ్రహ్మణ్యరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకుని మృతికి పెద్దిరెడ్డి నివాళులు

విశాలాంధ్ర-పుంగనూరు: వైయస్సార్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విజయభాస్కర్ రెడ్డి చెదల గ్రామంలో ఆదివారం రోజు రాత్రి 11 గంటలకు మృతి చెందడంతో సోమవారం మాజీ మంత్రి పుంగనూరు వైసిపి శాసనసభ్యులుపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విజయ భాస్కర్ రెడ్డి మృత దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబాల సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మరణించడం చాలా బాధాకరమన్నారు. ఆయన లేని లోటు పార్టీకి ఎవరు తీర్చలేరు అన్నారు. చురుకైన పాత్ర పోషిస్తూ ఎప్పటికప్పుడు పార్టీని బలోపేతం చేస్తూ ఉండేవాడు అన్నారు. అలాంటి వ్యక్తి లేకపోవడంతో చాలా బాధపడుతున్నామన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని నేను ప్రత్యేకంగా వారికి భరోసా ఇస్తున్నానన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వివిధ అలంకారాల్లో అమ్మవారు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయదశమి ఉత్సవాలు శ్రీకాళహస్తిలో సోమవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. శ్రీకాళహస్తీశ్వరా లయంలోని జ్ఞాన ప్రసూనాంబ సన్నిధి వద్ద బొమ్మల కొలువు ఏర్పాటయింది. ఉత్సవ మూర్తికి శ్రీశైల పుత్రి అలంకారం చేశారు. పట్టణంలోని కనకదుర్గమ్మకు ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. మహిళలు భారీ సంఖ్యలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. పానగల్ లోని గంగమ్మ ఆలయంలో బాలాత్రిపుర సుందరి అలంకారం జరిగింది. ముత్యాలమ్మ గుడి వీధిలోని ఏడు గంగమ్మల మూర్తికి శ్రీశైల పుత్రిక అలంకారం చేశారు. పట్టణంలోని పొన్నాలమ్మ, శీతలాంబ, కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయాలలో వివిధ అలంకరణలు చేశారు.

అమ్మవారి సేవలో జిల్లా ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి సుబ్బరాయుడు తదితర అధికారులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద డీఎస్పీ ప్రసాద్, సిఐ సునీల్ కుమార్, రూరల్ ఎమ్మార్వో రామానుజుల నాయక్, ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్, ప్రసాద్, ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాష్కర్ నాయుడు, సుబ్బరాయుడు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ పర్యటన సందర్భంగా అమ్మవారి ఆలయ పరిసరాలను సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

వినాయక స్వామిని దర్శించుకున్న ఎస్పీ

విశాలాంధ్ర-పూతలపట్టు: వినాయక స్వామిని మణికంఠ చందోలు, స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని దేవస్థానం పెంచల కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, సీ.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్సై నరసింహులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల పరకామణి వివాదంపై సీబీఐ విచారణ కోరిన తిరుపతి ఎంపీ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల పరకామణి అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది భక్తుల విశ్వాసం దెబ్బతింటోందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశం సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి, భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వేర్వేరుగా లేఖలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేకుండా పరకామణిలో దొంగతనం, దుర్వినియోగం జరిగిందని రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తోందని తన లేఖలో పేర్కొన్నారు. తిరుమల పరకామణి కేవలం నిధుల సమాహారం కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు. ఇలాంటి పవిత్రమైన స్థలాన్ని రాజకీయాల కోసం వాడుకోవడం భక్తుల విశ్వాసాలను దెబ్బతీస్తుందని, వారి నమ్మకం సడలిపోయేలా చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం మత సామరస్యాన్ని, మతపరమైన సంస్థల పవిత్రతను కాపాడాలని స్పష్టం చేస్తోందని గుర్తు చేసిన ఎంపీ, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి మతాన్ని వాడుకోవడం సమాజంలో ఉద్రిక్తతలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో నిజానిజాలను వెలుగులోకి తేవడానికి, భక్తుల విశ్వాసాన్ని కాపాడడం కేవలం సీబీఐ విచారణ ద్వారానే సాధ్యమని ఎంపీ గురుమూర్తి తెలిపారు. స్వతంత్ర సీబీఐ దర్యాప్తు ద్వారా తప్పుడు ఆరోపణలకు తెరపడుతుందని, తిరుమల పవిత్రత కాపాడబడుతుందని, కోట్లాది భక్తుల విశ్వాసం బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పవిత్రమైన తిరుమల ఆలయం ఎప్పటికీ రాజకీయాల నుండి దూరంగా ఉండాలని, కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు చేశారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

- నిరుద్యోగ భృతి అమలు చేయాలని
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర లో భాగంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నో ఆశలతో ఓట్లు వేసిన నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ తీవ్రస్థాయిలో విమర్శించారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామనే ఎన్నికల హామీలు ఇప్పటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల్లో వేల సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ భర్తీ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులను పట్టించుకోని వైఖరిని వెంటనే మార్చాలని, ప్రభుత్వం తన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లోకేష్ పాదయాత్ర సందర్భంగా మెడికల్ కాలేజీల సీట్లు 50 శాతం జగన్ ప్రభుత్వం అమ్ముకుంటున్నారని ,మేము అధికారంలోకి రాగానే 100 రోజుల్లో జీవో నెం.107, 108ని రద్దు చేస్తామని చెప్పిన లోకేష్ ఇప్పుడు ఎందుకు ప్రయివేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తమ మాటల గారడితో యువకులను, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి పది మాసాలైనా ఇప్పటివరకు డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్‌గా ప్రకటించాల్సిందిగా, పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగులకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వలి స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రొఫెసర్, లెక్చరర్, టీచింగ్, నాన్-టీచింగ్, లైబ్రరీ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను అన్ని విభాగాల్లో భర్తీ చేయాలని ఆయన కోరారు. వాలంటీర్లను కొనసాగించి, వారి విద్యార్హత ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీకి అవకాశం కల్పించాలని, పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసి ఉచిత మెటీరియల్ అందించాలన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, గంజాయి సేవించిన వారితో మహిళలకు, ప్రజలందరికీ తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్న ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 23న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు రామకృష్ణ ప్రకటించారు. నిరుద్యోగ యువతతో పాటు ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాద శక్తులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు నాగరాజు, బాబు, విక్రమ్ పాల్గొన్నారు.

యస్వీయూకు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు

విశాలాంధ్ర-తిరుపతి: భారత ప్రభుత్వం పక్షాన ఏర్పాటైన "అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ - పార్ట్‌నర్‌షిప్స్ ఫర్ యాక్సిలరేటెడ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ "కార్యక్రమం కింద సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నుండి ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి ప్రాజెక్ట్ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి మంజూరు కావడం పట్ల యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఆమోదించబడిన ఈ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ ద్వారా "ఇన్నోవేషన్స్ ఇన్ హెల్త్ అండ్ మెడికల్ టెక్నాలజీస్ సస్టైనబుల్ హెల్త్ ఫర్ రెసిలెంట్ ఫ్యూచర్", హైదరాబాద్ విశ్వవిద్యాలయం హబ్‌గా, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్పోక్ సంస్థలలో ఒకటిగా పరిశోధనలు చేస్తుందని,ఈ ప్రాజెక్ట్ కేటగిరీ కిందకు వస్తుందని, దీనికి ఐదు సంవత్సరాలు ఆర్థిక మద్దతు ఉంటుందని అన్నారు. ఈ నెట్‌వర్క్‌లో భాగంగా, హైదరాబాద్ విశ్వవిద్యాలయం హబ్ నుండి ఆరు స్పోక్‌లతో 115 కోట్ల రూపాయలు మంజూరు చేయబడిందని,అందులో ఒకటైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఆరోగ్యం, వైద్యం, సాంకేతిక పరిజ్ఞానాలలో పరిశోధనలను బలోపేతం చేయడానికి 13.94 కోట్ల రూపాయలు, 1 కోటి రూపాయలు ఓవర్‌హెడ్‌లుగా మంజూరు చేయబడిందని అన్నారు. యస్వీయూ నుండి ఈ సహకార ప్రాజెక్టులో చురుకుగా పనిచేయడానికి ఆచార్యులు ఎం.బాలాజీ మరియు ఓ.వి.ఎస్. రెడ్డి (బయోకెమిస్ట్రీ విభాగం), ఎం.రాజశేఖర్ (జంతుశాస్త్ర విభాగం), ఎం.హేమ మరియు జి.నరసింహ (వైరాలజీ విభాగం), దివాకర్ రెడ్డి మరియు హేమ - (మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం), జి.మాధవి (రసాయన శాస్త్ర విభాగం), కె.వి.సరిత (బయోటెక్నాలజీ విభాగం) ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా విశ్వవిద్యాలయం పరిశోధన సామర్థ్యం, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు గణనీయమైన మెరుగుదలను చూస్తాయని, ప్రజారోగ్యానికి సాంకేతిక పరిజ్ఞానం తోడ్పడుతుందని రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమ ద్వారా యస్వీయూ బృందం అధునాతన ఔషధ పంపిణీ విధానాలు, మానవ-అనుకూల సాంకేతికత అభివృద్ధిపై పని చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి సామాజికంగా పెద్ద ప్రభావమని అంటున్నారు.

ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: మెగా డీఎస్సీ - 2025లో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు, జోన్ -4 పరిధిలో పీజీటీ, టీజీటీలుగా ఎంపికైన ఉమ్మడి చిత్తూరు జిల్లా అభ్యర్థులను తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్ కుమార్ ఒక ప్రకటనలో హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెప్టెంబర్ 25న అమరావతిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని నిర్వహించనుందని ఆయన తెలిపారు. దీనిలో పాల్గొనడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఎంపికైన అభ్యర్థులు సెప్టెంబర్ 24వ తేదీ ఉదయం 7 గంటలకు తిరుపతి రేణిగుంట రోడ్డులోని చదలవాడ ఇంజనీరింగ్ కళాశాల లో తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. అభ్యర్థులు తమతో పాటు కాల్ లెటర్, ఆధార్ కార్డు, సౌకర్యార్థం బ్లాంకెట్, దిండు, గొడుగు తీసుకురావాలని సూచించారు. అలాగే, రిపోర్ట్ చేసే అభ్యర్థులకు ఐడీ కార్డు జారీ చేయబడుతుంది. వారితో వచ్చే ఒక కుటుంబ సభ్యుడికి కూడా ప్రత్యేక ఐడీ కార్డు ఇస్తామని తెలిపారు. ఈ క్రమంలో అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో పాటు, తమతో విచ్చేయబోయే కుటుంబ సభ్యుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఐడీ కార్డు తీసుకురావాలని సూచించారు. చదలవాడ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 7 గంటలకల్లా హాజరైన అభ్యర్థులకు అల్పాహారం, వసతి కల్పిస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల ద్వారా వారిని అమరావతికి తరలించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు వెంకటగిరి విద్యార్థులు

విశాలాంధ్ర-వెంకటగిరి: నేషనల్ లెవల్ కరాటే ఛాంపియన్‌షిప్ వెంకటగిరి విద్యార్థులు 9 ఇయర్స్ క్యాటగిరి 1.వై హర్షవర్ధన్ 2 ప్లేస్. 2.10 ఇయర్స్ చెంచు తిరుమలేష్ 2 ప్లేస్. 3. 11 ఇయర్స్ 12 ఇయర్స్ 13 కేటగిరిలో 2 ప్లేస్ వై పవన్. అభిరామ్. భరద్వాజ్. ఐద్రి. బవిన్ మరియు 14 ఇయర్స్ క్యాటగిరి 3 ప్లేస్ ముని అన్విత్. యశ్వంత్ వెంకటగిరి విద్యార్థులు పథకాలు ట్రోఫీలు సాధించారు మాస్టర్ రత్నయ్య కరాటే మాస్టర్ నెల్లూరులో జరిగిన నేషనల్ నేషనల్ లెవెల్ వెంకటగిరి విద్యార్థులు సత్తా చాటారు.